పంచముఖ అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట

బోనకల్లు, జనవరి 3: మండలంలోని కలకోటలో బుధవారం పంచముఖ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. మూడు రోజులుగా వేదపండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. క్రేన్ ద్వారా ఆరు అడుగుల పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహాన్ని మేళతాళాలతో తీసుకొచ్చి యంత్రస్థాపన జరిగిన స్థానంలో స్వామివారిని ప్రతిష్టించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అలనాటి ఉపాధ్యాయులతో పందిళ్లపల్లి పూర్వ విద్యార్థులు

చింతకాని, జనవరి 3 : మండల పరిధిలోని పందిళ్ళపల్లి ఉన్నత పాఠశాలలో 1991-92బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు బుధవారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఒకచోట కలుసుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువా, మెమోంటోలతో సత్కరించారు. నాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఉపాధ్యాయులతో కబుర్లు కొనసాగిస్తూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రామారావు, సతీశ్, కరుణాకర్, మాధవరావు, గోవర్ధన్, అన్నిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాబార్డ్ ద్వారా రైతుల అభివృద్ధికి కృషి

తిరుమలాయపాలెం, జనవరి 3: కేంద్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా రైతుల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈవో కట్కూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మండలంలోని కాకరవాయిలో బుధవారం జరిగిన ప్రజాసదస్సులో ఆయన మాట్లాడారు. నాబార్డ్ ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు అందజేస్తున్నట్లు వివరించారు. మోరపాక నాగయ్య, డాక్టర్ శిరీషా, శ్రీనివాస్, ఆశ వర్కర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

టేకులపల్లి విద్యార్థుల ప్రతిభ

పెనుబల్లి, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అంకురం (బిజినెస్ ఇన్నోవేటివ్ ప్రోగ్రాం)నకు టేకులపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన నాలుగు పాజెక్టులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కే.నాగరాజు తెలిపారు. ఎంపికైన ప్రాజెక్టులు మస్కిటో కిల్లర్, డూప్‌స్టిక్, డస్ట్ క్లీనర్ స్టిక్, న్యాచురల్ గ్లోబల్ ప్యాక్ ఎంపికయ్యాయని, ఈ ప్రాజెక్టులు పర్యావరణానికి ఎలాంటి హాని చేయవని తెలిపారు.

'టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్'లో సైన్స్ ఫెయిర్

వైరాటౌన్, జనవరి 3 : టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ పాఠశాలలో జన్య ఫౌండేషన్ వారు బుధవారం నిర్వహించిన రంగోలి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సైన్స్, గణితం అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. సైన్స్, గణితం అంశాలను ఆడుతూపాడుతూ రివిజన్ చేసుకోవచ్చని ప్రధానోపాధ్యాయురాలు కెవి.రత్నమాల అన్నారు. ఇలాంటి వినూత్న కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించిన ఫౌండేషన్ వారికి బోధనా సిబ్బందికి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వడిత్య వినయ్‌కుమార్** S/o : బాల, వయస్సు : 27 సం॥లు, వృత్తి : ప్రైవేటు ఉద్యోగి, నివాసం : ఇ.నెం. 10-17, బోడియాతండ గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద హామీన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా, ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టేకులపల్లి శివారు నందు YSR కాలనీ నందు గల RCC Roof House, మున్సిపల్ ఇంటి నెం. 15-3-YSR/3054/A/1 (Assessment No. 1106077286) గల సంబంధిత ఖాళీ స్థలము యుక్తముగా మొత్తం విస్తీర్ణము :72.00 చ॥గ॥ =60-20 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 8489/2023** RCC Roof Including Toilets నిర్మాణ వైశాల్యం : 465-60 చ॥అ॥ కలిగి విద్యుత్ ఫిట్టింగ్స్, శానిటరీ ఫిట్టింగ్‌లు, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా స్థిరాస్తి మొత్తమునకు హద్దులు : **తూర్పు :** రోడ్డు, **పడమర :** రాధమ్మ గారి ఇల్లు, **ఉత్తరం :** బాదావత్ బిచ్చాలు గారి ఇల్లు, **దక్షిణము :** రోడ్డు.

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బాణోత్ హరికృష్ణ** S/o : భీమ, వయస్సు : 32 సం॥లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ.నెం. 5-14, రఘునాథపాలెం గ్రామం మరియు మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద హామీన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రార్ మరియు హుస్నుమంది సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా రఘునాథపాలెం రెవిన్యూ మండలం, రఘునాథపాలెం గ్రామపంచాయితీ పరిధిలోని రఘునాథపాలెం రెవిన్యూ గ్రామము నందు గల RCC Roof గృహము, ఖాళీ స్థల యుక్తముగా గ్రామ కంఠపరిధిలో గల గ్రామ పంచాయితీ H.No. 6-157 నకు చెందిన ఖాళీ స్థల విస్తీర్ణము : 70-00 చ॥గ॥ =58-56 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 5761/2023**, నిర్మాణ వైశాల్యం : Gorund Floor RCC Roof house : 264-56 Sq.Fts, మరియు First Floor ACC Sheet Roof (Including Toilet) 300-56 Sq.Fts మరియు అందు గల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** బీర్య నాయక్ గారి గృహము, **పడమర :** నాగమణి గారి గృహము, **ఉత్తరం :** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము :** సీతారాములు గారి ఖాళీ స్థలము.

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **AISHA BANO** CHANGED MY NAME AS **MOHAMMED AISHA BANO** W/O MOHAMMED GAFFAR R/O. H NO 39-1-76, Q.NO. BF-148, IM COLONY, KTPS, PALONCHA - 507115, BK DIST. KMM

★I, **NALLAMOTHU HARITA** CHANGED MY NAME AS **NALLAMOTHU HARITHA,** W/o. NALLAMOTHU VENKATA ABBAIAH, R/o. H.NO. 3-2-170, VIDYANAGAR COLONY, CHUNCHUPALLI, KOTHAGUDEM. 507101. BK. DIST. KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

FLAT FOR SALE

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.

NT-319403-All

పాస్‌పోర్ట్ పోయినది

దావ బసవయ్య, S/o.**ముత్యాలు,** వయస్సు : 54సం॥లు, ఇ.నెం. 4-2-7, రోడ్ నెం.10, శ్రీనగర్ కాలనీ, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా అను నేను పాత ఇంటి నుండి కొత్త ఇల్లు బైపాస్ రోడ్, లోటస్ అపార్ట్‌మెంట్ కి షిఫ్ట్ అవుతుండగా హర్షమధ్యలో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. (పాస్‌పోర్టు నెం. **N2458010**) దొరికినవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

Cell : 8639650377

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

కొనసాగుతున్న గ్రామసభలు దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, సిబ్బంది

పెనుబల్లి, జనవరి 3 : ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించే క్రమంలో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వీ పీ.గౌతమ్ అన్నారు. వీ.ఎం.బంజరలో బుధవారం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. దరఖాస్తులు పూర్తిచేసే విధానం, కావాల్సిన పథకాలు ఏ విధంగా పూర్తి చేస్తున్నారో మహిళలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అలేఖ్య, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్ భూక్యా పంతులి, స్పెషల్‌ఆఫీసర్ శ్రీనివాసరావు, తహసీల్దార్ గంటా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెదవాఖానా ఆకస్మిక తనిఖీ : టేకులపల్లిలో నూతనంగా నిర్మించిన పల్లెదవాఖానను కలెక్టర్ వీ.పీ.గౌతమ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఎన్‌ఎం శాంతను మందుల లభ్యత, పనితీరు, రిజిష్టర్ నమోదు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : కలెక్టర్

కల్లూరు, జనవరి 3 : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ అన్నారు. బుధవారం ఆయన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాంబశివుడు, ఎంపీడీవో రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన..

కూసుమంచి, జనవరి 3: మండలంలోని కూసుమంచి, పాలేరు, నాయకన్‌గూడెం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు అధికారులకు ఆరు గ్యారంటీలకు సంబంధించిన పత్రాలు అందజేశారు. పాలేరు, నాయకన్‌గూడెం గ్రామాల్లో ఎంపీడీవో ఆర్ రమాదేవి, కూసుమంచిలో తహసీల్దార్ టీం లీడర్లుగా వ్యవహరించారు. అధికారులు ఆర్ వాణి, గ్రేసీ సుజన్, రామచందర్ రావు, రంజిత్ రెడ్డి, శ్రీనివాస్, సత్యవర్ధన్ రాజు, సర్పంచ్‌లు మంగమ్మ, మోహన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మధిర, జనవరి 3: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని 3వ వార్డులో మండల పరిషత్ పాఠశాలలో వార్డు కౌన్సిలర్ కర్నాటి భారతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ ఆర్ఐ రాము, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు గ్రామాల్లో గ్రామసభలు

ఖమ్మం రూరల్, జనవరి 3: మండల వ్యాప్తంగా ఐదు గ్రామాల్లో బుధవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. గోళ్లపాడు, పోలెపల్లి, గుర్రాలపాడు, తల్లంపాడు, పొన్నెకల్‌లో గ్రామసభలను ఏర్పాటు చేసి ఐదు గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు బీ జ్యోతి, రవిందర్‌రెడ్డి, పీవీ రామకృష్ణలు గ్రామ సభలను పర్యవేక్షించారు.

పెనుబల్లి : దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ వీ.పీ.గౌతమ్

దరఖాస్తుల స్వీకరణ..

తిరుమలాయపాలెం, జనవరి 3: మండలంలోని పిండిప్రోలు, పాపాయిగూడెం, మహ్మదాపురం, ఇస్లావత్‌తండ, వెదుళ్లచెరువు, ఏలువారిగూడెంలో గ్రామసభల్లో ప్రజలు దరఖాస్తులు అందజేశారు. అధికారులు సీహెచ్.శ్రీనివాసరావు, రాంప్రసాద్, రాజేశ్వరీ, గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ, జనవరి 3: మండల కేంద్రంతోపాటు బాణాపురంలో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. మొత్తం 3658 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. మందరపు లక్ష్మి, అశోక్, వై రామారావు, సూర్యనారయణ, మందరపు ఎర్ర వెంకన్న పాల్గొన్నారు.

చిలుకూరు, మాటూరుపేటలో..

మధిరరూరల్, జనవరి 3: మండలంలోని చిలుకూరు, మాటూరుపేట గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత, సర్పంచ్‌లు నిడమానూరి సంధ్య, రావూరి శివ నాగకుమారి పాల్గొన్నారు. అధికారులు సిలార్‌సాహేబ్, నాయకులు రవికుమార్, వంశీ, సత్యనారాయణ, కృష్ణారెడ్డి, బుచ్చి రామయ్య, రామారావు, రాంబాబు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం, జనవరి 3: మండల పరిధిలోని రాజుపాలెం, కొత్తపాలెం, గోసవీడు, గుంటుపల్లిగోపవరం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. అధికారులు వేణుమనోహర్, ఎం.ఉషాశారద, శ్రీనివాసరావు, విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్‌లు కోట శ్రీనివాసరావు, కత్తి నాగమణి, విద్యాసాగర్‌రావు, వెంకటరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ధరఖాస్తును స్వీకరించాలి

చింతకాని, జనవరి 3 : ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించాలని ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖ ఏడీ, మండల ప్రత్యేకాధికారి సతీష్ అన్నారు. మండలంలో 4 గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో 2253 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎన్ రమేశ్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ తెలిపారు. పందిళ్ళపల్లి, బస్వాపురం, కోమట్లగూడెం, నేరడ తదితర గ్రామాలను ప్రత్యేకాధికారి సతీశ్ సందర్శించారు.

పొన్నెకల్‌లో తహసీల్దార్ రామకృష్ణకు దరఖాస్తులు అందజేస్తున్న ట్రాన్స్‌జెండర్లు

ప్రతి గడపకు ఆరు గ్యారెంటీలు..

కొణిజర్ల, జనవరి 3 : రాష్ట్రంలో ప్రతి గడపకూ ఆరు గ్యారెంటీలు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. సింగరాయపాలెంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు బొర్రా రాజశేఖర్, గోసు మధు, కోసూరి శ్రీనివాసరావు, వడ్డే నారాయణరావు, సూరంపల్లి రామారావు, జ్యోతి, కృష్ణార్జునరావు, కవిత, సుమ, హరికిషన్, మహాలక్ష్మి, తాహీజ్‌హుస్సేన్, మండల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్

హామీలు అమలు చేస్తాం..

వైరాటౌన్, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం వైరాలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి..

సత్తుపల్లిరూరల్, జనవరి 3 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన అన్నారు. బుధవారం ఆమె కిష్టారంలో జరుగుతున్న గ్రామసభకు హాజరై దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. గ్రామంలోని ప్రతిఒక్కరూ గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులను గుర్తించి పథకాలు అందజేస్తామన్నారు.

దరఖాస్తులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో విద్యాచందన

గ్రామసభలో తోపులాట

వేంసూరు, జనవరి 3 : రామన్నపాలెంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన సభలో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో 700 మందికి పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు అందజేశారు. ఇదిలా ఉండగా పంచాయతీ కార్యాలయంలో అధికారులు కేవలం రెండు, మూడు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు దరఖాస్తులు ఇచ్చేందుకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దరఖాస్తులన్ని కొందరు సేకరించి దరఖాస్తుదారుడి పేరుతో పిలవడంతో తోపులాట జరిగింది.

గ్రామసభను సందర్శించిన శిక్షణ కలెక్టర్

కారేపల్లి, జనవరి 3 : మండల పరిధిలోని పేరుపల్లి, కొత్తకమలాపురం, పాతకమలాపురం, గాదిపాడు, మాణిక్యారం గ్రామపంచాయతీల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. ఖమ్మం జిల్లా ట్రైనీ కలెక్టర్ మయాంక్‌సింగ్ మాణిక్యారం, గుడితండాలో జరుగుతున్న గ్రామసభలను సందర్శించారు. దరఖాస్తుల స్వీకరణలో అధికారుల పనితీరు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ కె.లక్ష్మి పర్యవేణలో గ్రామసభలు నిర్వహించారు.

ప్రజాపాలన సభ పరిశీలన..

ఖమ్మం, జనవరి 3: ఖమ్మం కార్పొరేషన్ 39, 40వ డివిజన్ల పరిధిలోని మేదర బజార్ సెంటర్, శుక్రవారపేట పద్మశాలి కల్యాణ మండపంలో బుధవారం ప్రజాపాలన డివిజన్ సభలు జరిగాయి. మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. 39వ డివిజన్ కార్పొరేటర్ మడూరి ప్రసాద్, 40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నున్నా రమణకు నివాళి

ఖమ్మం, జనవరి 3: సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సోదరుడు నున్నా రమణ ఇటీవల మృతిచెందారు. ఖమ్మంలోని సీక్వెల్‌లో బుధవారం జరిగిన పెద్ద కర్మకు ఎంపీ నామా నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ కనకమేడల సత్యనారాయణ, నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ (బీఆర్ఎస్), బండి రమేష్(సీపీఎం), జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, తాళ్లూరి శ్రీకాంత్, నామా సేవాసమితి బాధ్యుడు చీకటి రాంబాబు తదితరులు హాజరయ్యారు. రమణ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

ఖాసీంబీ మృతికి నివాళి

రఘునాథపాలెం, జనవరి 3: ఖమ్మం నగరంలోని 2వ డివిజన్‌కు చెందిన షేక్ ఖాసీంబీ (25) జ్వరంతో బాధపడుతూ బుధవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు హెచ్ ప్రసాద్, సీహెచ్‌వీ సుబ్బారావు, పెద్దలు జీ గోపి, కాలువ నర్సింహారావు, చింతల శ్రీను, రమేశ్ ఉన్నారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

రఘునాథపాలెం, జనవరి 3: రెండు బైక్‌లు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన ఘటనపై ఖానాపురం హవేలీ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సీఐ శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరం దానవాయిగూడేనికి చెందిన అట్టూరి కృష్ణమూర్తి (61) ఆర్ఎంపీగా పనిచేస్తున్నాడు. బైక్‌పై బయటకు వెళ్లిన కృష్ణమూర్తి మంగళవారం రాత్రి 8గంటల సమయంలో ఇంటికి వస్తుండగా సబ్‌జైలు వద్దకు రాగానే రామన్నపేటకు చెందిన మల్లెల కిశోర్ బైక్‌తో ఢీకొట్టాడు. ఈ ఘటనలో కృష్ణమూర్తి తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. కృష్ణమూర్తి కుమారుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సత్తుపల్లి రూరల్, జనవరి 3 : పేకాట ఆడుతున్న వ్యక్తులపై పోలీసులు దాడి చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. సీఐ మోహన్‌బాబు తెలిపిన ప్రకారం సదాశివునిపేట- తుంబూరు గ్రామాల మధ్య ఓ పామాయిల్ తోటలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 10 మంది వ్యక్తులు, 5 ద్విచక్ర వాహనాలతో పాటు రూ.35 వేలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దాడిలో ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న తెలిపారు.

దాడి ఘటనపై కేసు నమోదు

రఘునాథపాలెం, జనవరి 3: మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులపై జరిగిన దాడి ఘటనపై ఖానాపురం హవేలీ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సీఐ శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరం కైకొండాయిగూడేనికి చెందిన రోండ్ల వెంకటేష్ మంగళవారం రాత్రి మద్యం తాగుతుండగా పక్కనే ఉన్న గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు అకారణంగా వెంకటేశ్‌పై దాడి చేశారు. వెంటనే వెంకటేశ్ తన తమ్ముడికి ఫోన్ చేయగా అక్కడికి రావడంతో అతడిపైనా దాడి చేసి ఇద్దరిపై కర్రలతో దాడిచేసి కొట్టారు. వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీహరి తెలిపారు.

సీతారామ ద్వారా గోదావరి జలాలను తీసుకొస్తా: మంత్రి తుమ్మల

సత్తుపల్లిటౌన్, జనవరి 3 : సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి చెరువులోకి తీసుకొచ్చిన తర్వాతే తన రాజకీయ జీవితానికి పరిపక్వత చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి నూతనంగా క్యాంపు కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యే రాగమయిని ఆశీర్వదించి మాట్లాడారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఏ కార్యక్రమమైనా తాను సత్తుపల్లి నియోజకవర్గం నుంచే ప్రారంభిస్తానని పేర్కొన్నారు.

నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అందిండమే లక్ష్యం : ఎమ్మెల్యే రాగమయి

నియోజకవర్గంలో తాను నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు సమకూర్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఇందుకోసం మంత్రులు తుమ్మల, భట్టి, పొంగులేటి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. తనను గెలుపునకు కృషి చేసిన కార్యకర్తలను ఎన్నటికీ మరువనన్నారు. తొలుత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మట్టా దంపతులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చల్లగుండ్ల నరసింహారావు, నున్నా రామకృష్ణ, దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మనేని కిరణ్, గాదె చెన్నారావు, తోట సుజలారాణి, గ్రాండ్ మౌలాలి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కల్లూరులో మినీస్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్

కల్లూరు, జనవరి 3 : కల్లూరు మినీస్టేడియం పనులను, బాస్కెట్‌బాల్, షెటిల్‌కోర్టును కలెక్టర్ వీపీ గౌతమ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం షెటిల్‌కోర్టులో ఆడుతున్న విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. స్టేడియం ఆవరణలో విద్యుత్ దీపాలను ఆయన పరిశీలించి ఆనందం వ్యక్తం చేశార